# మొదటి పాఠం
# తౌహీద్, దాని రకాలు

# الدرس الأول
# التوحيد وأنواعه

తౌహీద్ అంటే విధిగా, ప్రత్యేకంగా అల్లాహ్ కొరకు చేయబడే ప్రతి ఇబాదత్ (ఆరాధన)లో అల్లాహ్ ను అద్వితీయునిగా నమ్మడం.

అల్లాహ్ ఇచ్చిన ఆదేశాల్లో ఇది చాలా గొప్పది. చదవండి: {చెప్పు: ఆయన అల్లాహ్! (నిజమైన ఆరాధ్యుడు) ఒక్కడు}. (**ఇఖ్లాస్ 51: 56**). మరో చోట ఇలా ఆదేశించాడు: {నేను మానవులను, జిన్నాతులను కేవలం నన్ను ఆరాధించుటకే పుట్టించాను}. (**సూరె జారియాత్ 51: 56**). మరో చోట ఇలా ఆదేశించాడు: {కేవలం అల్లాహ్ నే ఆరాధించండి, ఆయనతో పాటు ఎవరినీ సాటి కల్పించకండి}. (**సూరె నిసా 4: 36**)

**తౌహీద్ మూడు రకాలు:** (1) రుబూబియత్, (2) ఉలూహియత్, (3) అస్మా వ సిఫాత్.

**(1) తౌహీదె రుబూబియత్:** అంటే: సృష్టి, దాని నిర్వహణలో అద్వితీయుడు కేవలం అల్లాహ్ మాత్రమేనని, ఇంకా ఆయనే పోషకుడని, జీవన్మరణ ప్రధాత అని, భూమ్యాకాశాల అధికారం కేవలం ఆయన చేతిలోనే ఉన్నదని నమ్మడం. అల్లాహ్ ఆదేశాలు చదవండి: {అల్లాహ్ గాకుండా ఆకాశం నుంచి, భూమి నుంచి మీకు ఉపాధిని సమకూర్చే వేరే సృష్టికర్త కూడా ఎవడైనా ఉన్నాడా? ఆయన తప్ప నిజ ఆరాధ్యుడెవడూలేడు. మరి మీరు (ఆయన వైపు నుండి) ఎటు తిరిగిపోతున్నారు?}. (**ఫాతిర్ 35: 3**). మరో ఆదేశం: {ఎవని చేతిలో సమస్త లోకపాలన గలదో ఆ అల్లాహ్ చాలా శుభాలు గలవాడు, ఆయన సర్వముపై సంపూర్ణ శక్తి గలవాడు}. (**ముల్క్ 67: 1**). అల్లాహ్ యొక్క ఈ అధికారం విశ్వమంతటిలో ఉంది. అతను అందులో తనిష్టానుసారం మార్పు చేస్తూ ఉంటాడు.

ఈ విశ్వాన్నంతటిని నడుపువాడు, ఏ భాగస్వామి లేకుండా వాటిలో మార్పులు చేయు వాడు ఏకైక అల్లాహ్ యేనని విశ్వసించుట విధిగా ఉంది. అల్లాహ్ ఇలా ఆదేశించాడు: {వినండి! సృష్టించుట, ఆజ్ఞాపించుట ఆయన పనే. సర్వ లోకములకు పోషకుడగు అల్లాహ్ ఎంతో శుభదాయకుడు}. (**ఆరాఫ్ 7: 54**).

తౌహీద్ యొక్క ఈ రకం అంటే అల్లాహ్ యే ప్రభువు, సృష్టికర్త, నిర్వహకుడు అన్న విషయం తిరస్కరించినవారు చాలా అరుదు. వారు బాహ్యంగా తిరస్కరించినా, వారి అంతరాత్మ మటుకు దాన్ని ఒప్పుకుంటుంది. ఈ ఆయతును గమనించండి: {నిజానికి వారి మనస్సులు (సత్యాన్ని) నమ్మినప్పటికీ అన్యాయం, అహంకారంతో వారు దానిని తరస్కరించారు}. (**నమ్ల్ 27:14**).

తౌహీద్ యొక్క ఈ ఒక్క రకం "రుబూబియత్"ను నమ్మినంత మాత్రాన ఏమీ ప్రయోజనం ఉండదు. ప్రవక్త కాలంలోని ముష్రికులు ఈ తౌహీదును నమ్మేవారు కాని అది వారికి ఏ లాభాన్నివ్వలేదు. ఖుర్ఆన్ సాక్ష్యం చూడండి: {భూమ్యాకాశాలను ఎవరు సృష్టించారని, సూర్యచంద్రుల్ని ఎవరు అదుపులో ఉంచగలిగారని నీవు అడిగితే, అల్లాహ్ యేనని వారు తప్పకుండా అంటారు. అలాంటప్పుడు వారు ఎలా మోసపోతున్నారు?}. (**అన్ కబూత్ 29:61**).

అందుకే తౌహీద్ యొక్క ఇతర రకాలను నమ్మడం, విశ్వసించడం తప్పనిసరి.